# రూపాయికో నమస్కారం



## ఇది శ్రావణ్ కథ



సుధీర్‌ని ఫ్రెండ్స్‌సర్కిల్‌లో అందరూ అదృష్టవంతుడంటారు.

కొన్ని అదృష్టాలు సకాలంలో అతన్ని వరించిన మాట మాత్రం వప్పుకోవాలి.

లేకపోతే ఆ రోజుల్లో గ్రాడ్యుయేషన్ అయిపోయిన యాడాది తిరక్కుండా ఓ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం సంపాయించడమంటే మాటలా?

కాదు కదా!

అంతే, ఆ ఊపుతో హైద్రాబాదు రైలెక్కేశాడు. దాని బ్రాంచి ఆఫీసు ఇక్కడ కూడా వుంది కాదా, పోస్టింగ్ ఇక్కడ ఇవ్వమని అడగరా అని తల్లి తండ్రి ఎంత పోరినా వినిపించుకోలేదు.

"ఇక్కడుంటే నేను బ్రతికుండగా ఆ సి.ఏ. పూర్తవదు. హైద్రాబాదు వెళితే... కాస్త స్టడీస్ చూసుకోవచ్చు...' అని ఓ హాండ్‌గ్రెనైడ్‌లాంటి స్టేట్‌మెంటు పారేశాడు.

దాంతో వాళ్ళిద్దరూ మరి మాట్లాడలేకపోయారు.

సుధీర్ అయిదున్నరడుగుల ఎత్తు, తగ్గ పర్సనాలిటీ, కలర్, నొక్కుజుట్టు... వగైరా అమ్మాయిలు మోజుపడే నవలా నాయకుడి లక్షణాలన్నీ కాకపోయినా కొన్నయినా వున్నవాడు.

వీటికి తోడు అతనికున్న క్రీమ్‌కలర్ స్కూటర్ కూడా అరుణని ఆకర్షించి వుంటుంది!

అరుణ అనే ఇరవైరెండేళ్ళ చిన్నది సుధీర్ కొలీగ్ సుప్రియకి క్లోజ్ ఫ్రెండ్.

సుధీర్‌కి అరుణ సుప్రియ ద్వారనే పరచయమైంది.

సుప్రియా వాళ్ళింటి దగ్గర అరుణ, సుధీర్ తారసపడుతుండే వాళ్ళు.

తర్వాత-

తరచుగా తారసపడ్డం జరిగింది.

ముందుగా ఇద్దరి మధ్యా పొడిమాటలు కదిలాయి.

కొన్నాళ్ళకి మాటలు వాక్యాలయినాయి.

మరి కొన్నాళ్ళకి వాక్యాల స్థానే సంభాషణలు చోటు చేసుకున్నాయి.

ఇంకొన్నాళ్ళకి వాటిస్థానే చర్చలు, వాదనలు వచ్చాయి.

ఇప్పుడు వీళ్ళ సంభాషణల్లో సుప్రియ కేవలం ప్రేక్షకురాలై పోయింది.

దాంతో ఇక లాభం లేదని అరుణ, సుధీర్ మీటింగ్ పాయింట్ కూడా మార్చేశారు.

ఇపుడు కేవలం వాళ్ళు సొంత విషయాలే మాట్లాడుకుంటున్నారు.

పై మార్పంతా జరగడానికి ఓ సంవత్సర కాలం పట్టిందనుకోండి- అది వేరే విషయం.

ఇక్కడ కూడా అదృష్టం సుధీర్‌ని అరుణ రూపంలో వరించిందని చెప్పుకోవాలి.

ఎందుకంటే అరుణలాంటి అమ్మాయి అంటే మచ్‌సాట్‌ఆఫ్టర్‌బ్రయిడ్.

ఓ అయిదారు నెలల నలుగుడు తర్వాత ఓ శుభముహూర్తాన సుధీర్, అరుణల పెళ్ళయిపోయింది.

'హమ్మయ్య' అని గుండెల మీద చెయ్యేసుకున్నారిద్దరూ.

అనక ఆ గండెలని దగ్గర చేసుకున్నారు.

***

కొత్తగా పెళ్ళయిన జంటకి వెంటనే జంటనగరాల్లో చక్కని ఇల్లు దొరకడం అంటే సామాన్యమైన విషయమేమి కాదు.

చిన్న ఇల్లు-సపరేట్ హౌవున్- కేవలం ఆరొందలకి వాళ్ళకి దొరికింది.

చిన్నదైనా అన్ని హంగులతో, మంచి సెంటరులో వున్న ఆ ఇల్లు సుధీర్ దంపతులకే కాదు, ఆ ఇంటికొచ్చిన అందరికీ నచ్చింది.

బస్టాపుకు, సినిమాలకి, బజారుకి, అన్నిటికీ అందుబాటులో వున్న ఇల్లది!

యాడెడ్ ఎట్రాక్షన్ ఆ ఇంటి వేనరు అక్కడ వుండకపోవడం! చక్కని ఇల్లాలుతో పాటు ఇంటిని (అద్దె కేననుకోండి) సంపాదించడంలో కూడా సుధీర్ అదృష్టవంతుడే అనిపించుకున్నాడు.

***

కాలానికి వేగం హెచ్చిందా అన్నట్టుంది సుధీర్ దంపతుల పరిస్థితి.

ఓ రోజు మార్నింగ్ కాఫి సిప్ చేస్తూ "అప్పుడే మనం కాపురం పెట్టేసి ఆరునెలలు దాటిపోయిందిస్మా అని అనౌన్స్‌చేశాడు సుధీర్.

నిజమా అన్నట్టు కళ్ళింత చేసి చూసింది అరుణ.

"కాని చూడు! నిన్ననేలా వుంటుంది-మన పరిచయం, స్నేహం... పెళ్ళి వగైరా, వగైరా......"అంటూ ఆమెను ఒడిసి పట్టుకున్నాడు.

"అబ్బా...వదలండీ! పట్టపగలు కూడా ఏమిటిది!! అందామె సుతారంగా విడిపించుకుంటూ....

"బావుంది.......పట్టపగలుకూడదని ఎవరు చెప్పారు?......అఫ్‌కోర్సు పురాణాల్లో రాశారులే... రాక్షసులు పుడతారని....కానీ ఈ రోజుల్లో మనకా భయంలేదు. మన ఇంటి వేనరు కూడా మనల్ని రక్షించాడు ఇక్కడుండి అస్తమానం మనల్ని డిస్టర్బ్ చేయకుండా....." అన్నాడావె పెదవులపై సుతారంగా నిమురుతూ.

"హౌస్ వేనరంటే గుర్తొచ్చింది....



## గుడ్డలూడ నీయనందుకు శిక్ష

లండన్‌లో బర్నెట్ గ్రామీణ స్కూలులో ఓ పాకిస్తాన్ విద్యార్థి పూర్తిగా బట్టలూడదీసుకుని మిగతా విద్యార్థులతో కలిసి స్నానం చేయడానికి నిరాకరించడంతో ఆ విద్యార్థిని పాఠశాల నుంచి తొలగించారు
11 ఏళ్ళ హోషమ్ మహమ్మద్ తమ మతాచారం ప్రకారం ఇతరుల ముందు నగ్నంగా స్నానం చేయడం తప్పని ఉపాధ్యాయులతో చెప్పినప్పటికీ వారతని వాదనకు అంగీకరించలేదు. ఇది ప్రయివేటు పాఠశాల కావడంవల్ల దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోలేదు. ఈ విద్యార్థి ప్రస్తుతం మరో పాఠశాలలో చేరాడు. ఆ పాఠలో అతనిష్ట ప్రకారం స్నానం చేయడానికి అనుమతి నిచ్చారు.

— ఎల్



నిన్న ఇంటి పన్ను కట్టాలట....బిల్లు వచ్చింది."

"ఎంతేమిటి?"

"హాఫ్ ఇయర్లీ....నాలుగొందల చిల్లర....."

" రామాయణంలో పిడకల వేట అంటే ఇదే....." అన్నాడావెను వదిలేస్తూ......

అరుణ కిచెన్‌లోకి వెళ్ళిపోయింది.

సుధీర్ న్యూస్‌పేపరు తిరగేస్తున్నాడు.

కొద్ది నిమిషాలు......

"అరుణా...అరుణా...." 'గట్టిగా కేకేశాడు.

"ఏమిటా గావు కేకలు??" ముందు గదిలో కొచ్చింది అరుణ.

"ఏంలేదు.... పై వాంటెడ్ కాలమ్ చూడు... నీ క్వాలిఫికేషన్‌కి కరెక్ట్‌గా సరిపోతుంది?.. అప్లయ్ చేస్తావేమిటి?"

"నేనుద్యోగం చేయదల్చుకోలేదు"

"అదేం?"

అయితే మీరు ఆదర్శ గృహిణీత్వం వెలగబెడతారన్నమాట!

"పోనీ అలాగే అనుకొండి..."

"సరే నీఇష్టం... ఉద్యోగం చేస్తావే..ఇంటినేలతావే..కానీ...అర్జెంటుగా ఓ వేడి కాఫి పట్రా..."

కాస్సేపటికి కాఫీతోపాటు ఇంటి పన్ను డిమాండ్ నోటీసు కూడా అందించింది అరుణ.

కాస్సేపటికి మళ్ళీ వాకిట్లో కొచ్చి చూసింది.

గోడగడియారం ఉదయం తొమ్మిది దాటినట్టు చూపిస్తోంది

సుధీర్ ఇంకా ముఖానికి పేపర్ అడ్డం పెట్టుకునే వున్నాడు.

"ఏవండీ! తొమ్మిది దాటిపోయింది. త్వరగా తయారవండి...

ఈ రోజు ఆఫీసుకు వెళ్ళరా ఏమిటి?"

"అయ్యో! ఇవాళ వెళ్ళకపోవడమేమిటి! అసలే జీతాల రోజు కూడాను... ఓ పనేయ్... అర్జెంటుగా నీ భర్త తలకి నూనె రాయి..."

"బానే వుంది....అవతల వంట ఫినిషింగ్ స్టేజిలో వుంది. మీరు చూడబోతే గెడ్డంకూడా నన్నే చేయమనేలా వున్నారు..."

" నువు చేస్తానంటే ఓ.కే...' నవ్వాడు సుధీర్.

"ఓ.కె...సిగ్గులేకపోతేసరి... ఏమిటా బద్ధకం...ఇకలేవండి పెళ్ళికిముందు పెద్ద గొప్పగా చెప్పారు, సి.ఏ. ఆర్టికల్స్ సబ్మిట్ చేసేశానని ....చదవరేమిటి?"

" ఎప్పుడు చదవమంటావ్?"

" అదికూడ నేనే చెప్పాలా? మీరు సి.ఏ. కంప్లీట్ చేస్తే. ఎంచక్క రెట్టింపు శాలరీ వస్తుంది."

"అయితే నీవు కూడా...మామూలు పిన్నిగార్లలా ఆలోచించడం మొదలెట్టావన్న మాట..."

"ఏం? తప్పేమిటి?"

"ఏం లేదు పెళ్ళయితే అమ్మాయిలు... ఓపిల్లాడు పుడితే ఇంక చెప్పక్కర్లేదు... అమ్మాయిలు అమ్మమ్మల్లా

ఆలోచిస్తారని ఎవరో అన్నార్లే... ఆమాటలు అక్షరాలా నిజం చేశావ్...

"తప్పని కాదుగాని, పొద్దస్తమానం మనిద్దరం చింతపండు, ఉల్లిపాయాలు, కిరసనాయిలు, జీతాలు, ఇంక్రిమెంట్లు, ఇన్‌స్టాల్‌మెంట్స్ గురించే మాట్లాడుకోవడం... వెరసి అదే జీవితమైనట్టు ప్రవర్తించడం, నాకస్సలు ఇష్టముండదు.... ఏం ఇప్పుడొచ్చే జీతం మనిద్దరికీ చాలదా?"

"బావుంది; ఎల్ల కాలం ఇద్దరమే వుంటామా?"

"కాదనుకో... కొంత కాలం వుంటాం...ఓకే...?"

"ఓ.కే...."

"చూడు అరుణా! మనది చాలా చిన్న జీవితం... దాంట్లో హాయిగా వుండడానికి ప్రయత్నించాలిగాని, రోజంతా విచ్చి విచ్చి లెక్కలు, అర్థంలేని కాలమానాలతో, జీతంతో రోజుల్ని, నెలల్ని కొలవడానికి ప్రయత్నిస్తూ బ్రతకడం నాకిష్టం వుండదు. ప్రతి విషయంలోనూ మనం లెక్కలు చూసుకుంటుంటే లైఫ్‌లో థ్రిల్ పోతుంది."

"పెద్ద లెక్చరిచ్చార్లు గాని నడవండి... అవతల టైమైపోతుంది." అంది అరుణ గడియారం కేసి చూస్తూ.

గబగబా ఆఫీసుకు తయారై స్కూటర్ బయటకు తీశాడు సుధీర్.

అరుణ గుమ్మం దగ్గర కొచ్చింది.

కిక్ కొట్టబోతూ ఆగి "అరుణా! సాయంత్రం తయారై వుండు. మంచి ఇంగ్లీషు పిక్చరుంది... వెళదాం" అని స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

అసలే ఫుల్ టైమ్ గృహిణి అయిన అరుణ ఫస్ట్‌షో సినిమా అనేసరికి మహాసంతోషపడిపోయింది..

***

ఆ సాయంత్రం

సుధీర్ స్కూటర్ ఇంటి దగ్గరాపాడు. రెండు సార్లు హారన్ కొట్టాడు. కానీ అరుణ బయటకు రాలేదు. మూడోసారి హారన్ కొట్టాడు. అరుణ కిటికీలోంచి తొంగి చూసింది.

ఆమె ధోరణి సుధీర్‌కి అర్థం కాలేదు. కారణం అప్పటికింకా ఆమె



ప్రయోగాలు ఆగిపోతాయి.



ఇలా కూర్చుంది!' -అనుకుంటూ స్కూటర్ లాక్ చేసి స్వీట్ పేకెట్, పూలపొట్లం తీసుకుని ఇంట్లో కొచ్చాడు.

"ఇంకా తయారుకాలేదా? సినిమాకి రావా? అదేమిటి చీకట్లో కూర్చున్నావు?! లైటు వేసుకోలేకపోయావా?" స్విచ్ వేశాడు.

లైటు వెలగలేదు!

"కరెంటు పోయిందా?"

"లేదు...కనెక్షన్ తీసేశాడు..."

"ఏం?"

"బిల్లు ఆరు నెలల పైగా కట్టడం లేదట... వెయ్యి రూపాయలు పేరకుంది...అన్జెప్పి తీసేశాడు. రేపొచ్చి కడతాం అని ఎంత చెప్పినా వినిపించుకోలేదు." అరుణ మాటల్లో దుఃఖం, నిస్సహాయత, చిరాకు మిళితమై వున్నాయి.

"ఏమిటి! వెయ్యిరూపాయలు కరెంట్ బిల్లా?" తెల్లబోయాడు సుధీర్.

"వెయ్యంటే వెయ్యి కాదు; తొమ్మిది వందల డబ్బైఐదులో వుంది. ఇపుడు కరెంట్ స్లాబ్ పెరిగిందట... అదీ ప్లస్ పాతబిల్లుతో ఇంకా కట్టాల్సింది అంతా కలిపి ...ఆ ఎమౌంట్ అయింది." ఆమె గొంతు పూడుకుపోయినట్టు వస్తున్నాయి మాటలు.

"కనీసం కాండిల్ అయినా వెలిగించలేదేం?" జేబులోంచి అగ్గిపెట్టె తీసి కాండిల్ వెలిగించాడు.

కరెంట్ వాడిచ్చిన బిల్ ..ప్లస్...ఇంటిపన్ను బిల్ రెండు కాండిల్ వెలుగులో పాము పిల్లల్లా వుంది.

"ఏం చేద్దామనుకుంటున్నారు?"

"చేసేందుకేముంది. ఈ బిల్లులన్నీ కట్టేయాల్సిందే! తప్పదు. ఓ నెల ఆగమంటే ఎవరూరుకుంటారు?"

"అంటే వెరసి సంవత్సరం పదిహేనువందలన్నమాట...పోతే.."

"పోతే, గీతే ఏంలేదు... నువ్వింక ఈ విషయంలో పాయింట్స్ తీయడం మానేసెయ్..."

"అంతే?!!" ఆశ్చర్యంగా చూసింది.

"అదికాదండి! ఈ నెల ఇంటి అద్దె ఆరొందలూ ఎమ్.ఓ. చేసేస్తే, మన దగ్గర వందకూడా మిగలదు."

"పిచ్చిదానా! అందుకే ఈ లెక్కలు వేయొద్దన్నాను వీటిలో తలదూర్చి మనసు పాడు చేసుకోవద్దని ముందే చెప్పేన్నీకు..."

"మరయితే ఈ నెల ఎలా గడుస్తుందండి?"

"మామూలుగానే గడుస్తుంది. ఏం? అందుకే నిన్ని విషయాలు పట్టించుకోవద్దని చెప్పాను.

"బావుందండి! మీ భార్యనైనాక ఇంటి విషయాలు నేను పట్టించుకోకపోతే ఎవరు పట్టించుకుంటారు!"

"అయితే విను ఈ శుభసందర్భంలో యాడెడ్ ఎట్రాక్షన్‌లో మరో విషయం చెప్తున్నా... ఈడిసెంబరు నెలాఖరులోగా స్కూటర్ లైఫ్ టాక్స్ తొమ్మిది వందలూ కూడా కట్టాలి!

హ...హ...హ...హ..హ.."

"అదేమిటండీ నవ్వుతారు!"

"బావుంది...ఏడవమంటావా! స్కూటర్లున్న వాళ్ళందరూ బాగా బలిసిన వాళ్ళనుకుంటోంది ప్రభుత్వం. లోన్లు పెట్టుకుని, అప్పులు చేసుకుని బళ్ళు కొనుక్కుంటున్నారని తెలీదులా వుంది" ఆలకుండా అతని కంఠంలోనూ ఏడుపు జీర.

"రేపే ఈ పన్నులన్నీ కట్టేస్తాను. ఇంటి అద్దె వచ్చే నెలలో ఇద్దాం... మన బట్టలు సర్దేసెయ్...నెల్లాళ్ళ పాటు లీవ్...మీ మామగారింట్లో పదిహేను రోజులు, మా మామగారింట్లో పదిహేను రోజులు..." అంటూ జేబులు తడుముకున్నాడు.

"జేబులోంచి ఎర్ర రంగులో సినిమా టిక్కెట్లు వాళ్ళని వెక్కిరిస్తూ బయట కొచ్చాయి. వాటిని పరపరా చించేశాడు.

అనుకున్నట్టుగానే ఆ ఇంటికి ఆ నెలంతా తళతళలాడే ... తాళం కప్ప వేలాడింది!

**అంకితం:** కోట్ల కొద్దీ నల్లధనం కూడ బెట్టి మామూలు జీవులు, జీవితాలు, జీతాల విషయం మూర్తిగా మర్చిపోయిన రాజకీయ నాయకులకీ....కేవలం వారికే ఇది!....రచయిత.

నవ్వు నాలుగు విధాల చేటా ? నలభై విధముల లాభమా ? ఓ యువతీ యువకులారా ? ఆలోచన చేయుడీ



మత్తి భాను మూర్తి నవ్వుల రసవేదిక 'హ్యూమర్ ఫీచర్' ప్రారంభం అతి త్వరలో....



# జ్యోతి నవ్వులు







